సూర్య
www.suryaa.com
15వ వసంతంలోకి
మహబూబ్‌నగర్ వనపర్తి నాగర్‌కర్నూల్ జోగుళాంబ నారాయణ్‌పేట్
శుక్రవారం 6 మే 2022 : పేజీలు 8

# గిరిజన మహిళకు అందించిన వైద్యం అద్భుతం

## మతిస్థిమితం నుంచి బయటికి వచ్చిన గిరిజన మహిళ



కోయిల్‌కొండ మేజర్ న్యూస్ః ముంబైలో ఉన్న దాదర్‌లో మతిస్థిమితం కోల్పోయిన గిరిజన యువతి శాంతి 24 డాక్టర్ మూడు నెలలు అందించిన వైద్యంతో మతిస్థిమితం లో నుంచి ఎప్పటిలాగా గిరిజన మహిళా మారటంతో డాక్టర్లు అందించిన వైద్యం అద్భుతమని ఉబ్బడి తండా సర్పంచు శాంతి హరిసింగ్ తెలిపారు. సర్పంచు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మూడేళ్లక్రితం మహరాష్ట్రలో ముంబాయికి అన్నదమ్ములతో కలిసి బ్రతుకుతెరువు కోసం బయలుదేరారు. అనంతరం పది నెలలకిందట ఆమె ఇంట్లో నుండి మతిస్థిమితం కోల్పోయి వెళ్లిపోయింది. ఆమె ఆచూకి కోసం కుటుంబ సభ్యులు వెతికినా దొరకలేదని సర్పంచు తెలిపారు. పోలీసులకు ఆమె కనబడడంతో వెంటనే శారద ఫౌండేషన్ కు సమాచారం ఇచ్చి అప్పగించడం జరిగిందని ఆమె తెలిపారు. శారద ఫౌండేషన్ వారు ఆమెకు డాక్టర్లతో వైద్యం అందించడం జరిగిందని తెలియజేశారు. మతిస్థిమితం లో నుండి బయటికి రావడంతో కుటుంబ సభ్యులు వివరాలు పోలీసులకు తెలియజేశారని తెలిపారు. అనంతరం కోయిల్‌కొండ ఎస్సై శ్రీనయ్యకు సమాచారం ఇవ్వడంతో ఉబ్బడితండా సర్పంచుకి ఆమె సొంత గ్రామానికి శారదా రివిలేషన్ ఫౌండేషన్ ద్వారా సమాచారం తెలియపరచడం జరిగిందన్నారు. అదేవిధంగా గిరిజన మహిళమతిస్థిమితం నుంచి ఎప్పటిలాగా మారడంతో ఆచూకీ తెలిసి కుటుంబసభ్యులకు అప్పగించినందుకు సర్పంచుతో పాటు గిరిజన తండా వాసులు హర్షం వ్యక్తం చేశారు.